క్లుప్తంగా

నేదురుమల్లి రాజ్యలక్ష్మితో వైఎస్సార్‌సీపీ నేతల భేటీ



రాజ్యలక్ష్మికి మొక్క అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

రాపూరు : మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మిని శుక్రవారం వెంకటగిరిలోని ఎన్‌జేఆర్‌బంగ్లాలో రాపూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ లక్ష్మీనారాయణరెడ్డి, నేతలు బొమ్మిరెడ్డి వెంకటరమణారెడ్డి, సంజీవరెడ్డి, భూపతి జయరామయ్య పాల్గొన్నారు.

కండలేరులో 12.199 టీఎంసీలు

రాపూరు : కండలేరు జలాశయంలో శుక్రవారం నాటికి 12.199టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు.హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 160 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ కాలువకు 210 క్యూసెక్కుల నీరు విడుదలచేస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యతోనే సమ సమాజం



రక్తదాతలకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట : విద్యతోనే సమ సమాజ స్థాపన సాధ్యమని, అందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన మార్పులతో విద్యావ్యవస్థను మెరుగుపరిచారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. శుక్రవారం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకునేందుకు అవసరమైన వసతులను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. కంచె ఐలయ్య లాంటి మేధావులు సైతం రాష్ట్రంలో అమలవుతున్న విద్యావిధానాలను ప్రశంసించారని తెలిపారు. పేద బిడ్డలకు ఇంగ్లిష్ మీడియంలో చదువు చెబుతుంటే ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలతో బురదజల్లుతున్నాయని మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా విద్య, వైద్య రంగాలను సీఎం జగనన్న సమున్నతంగా తీర్చిదిద్దుతారని స్పష్టం చేశారు. కళాశాల కరస్పాండెంట్ టి.మనోహర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కె.దీపిక, వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, కమిషనర్ శ్రీనివాసులు, కలికి మాధవరెడ్డి, గంధవల్లి సిద్ధయ్య, పసల హరిబాబు, చెంగయ్య, అశోక్, చంద్రారెడ్డి, ముత్యాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నేదురుమల్లితో మేరిగ భేటీ



రామ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడుతున్న మురళీధర్

వాకాడు : వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ శుక్రవారం వాకాడులో కలిశారు. రేపు కోటలో నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం చేయడంపై చర్చించారు. కార్యక్రమంలో కొడవలూరు దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిశోధనలకు ప్రశంసాపత్రాలు



సురేందర్‌రెడ్డి, ఫాజిల్‌కు ప్రశంసాపత్రం అందిస్తున్న కలెక్టర్

ఓజిలి: జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో పరిశోధనలకు ఎంపికై నందుకు మండలంలోని ఆర్మేనిపాడు ఉన్నత పాఠశాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయుడు సురేంద్రరెడ్డి, విద్యార్థి ఎస్‌కే. ఫాజిల్‌పై ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ వెంకటరమణారెడ్డి వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఊరికి వెళ్లి వచ్చేలోగా ఊడ్చేశారు

గూడూరు రూరల్: ఊరికి వెళ్లి వచ్చేలోగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి నగదు, బంగారు వస్తువులు దోచేసిన సంఘటన పట్టణంలోని బనిగిసాబ్ పేటలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఒకటవ పట్టణ పోలీసుల వివరాల మేరకు.. బనిగిసాహెబ్‌పేటకు చెందిన షేక్ ఇస్మాయిల్ తన కుటుంబ సభ్యులతో కలిసి బెంగళూరుకు నాలుగు రోజుల క్రితం వెళ్లారు. ఈ క్రమంలో తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంట్లోచొరబడి బీరువా తలుపులు పగులగొట్టి అందులో ఉన్న రూ.20 వేల నగదు, సుమారు రూ.2.50 లక్షల విలువ చేసే బంగారు నగలు అపహరించారు. బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



వెంకటగిరి బెటాలియన్‌లో గాంధీజీకి నివాళులర్పిస్తున్న కమాండెంట్ ప్రకాష్



వెలమపాళెంలో మహాత్మునికి అంజలి ఘటిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



పెళ్లకూరు ఎంపీడీఓ కార్యాలయం వద్ద పతాకావిష్కరణలో అధికారులు

మువ్వన్నెలు మురిసె!

- ఘనంగా గణతంత్ర దినోత్సవం
- వాడవాడలా రెపరెపలాడిన జాతీయ పతాకం
- ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు పురస్కారం

గణతంత్ర దినోత్సవం సందర్భంగా వాడవాడలా త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడింది.. ప్రతి ఒక్కరిలో దేశభక్తిని రగిలిస్తూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని ఇనుమడింపజేసింది.. మహనీయుల త్యాగాలను జ్ఞప్తికి తీసుకువస్తూ గౌరవ వందనం అందుకుంది.. భారత సార్వభౌమాధికారానికి నిలువెత్తు నిదర్శనంగా రాజ్యాంగ ఘనతను చాటుతూ సమున్నతంగా ఎగిరింది.. మహాత్ముని ఆశయాలకు పునరంకితం కావాలని సందేశమిచ్చింది.



షార్‌లో జెండా వందనం సమర్పిస్తున్న డైరెక్టర్ రాజరాజన్

సూళ్లూరుపేట : షార్‌లోని స్పేస్ సెంట్రల్ స్కూల్ మైదానంలో శుక్రవారం ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. షార్ డైరెక్టర్ రాజరాజన్ మువ్వన్నెల జెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు. అనంతరం కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాలు (సీఐఎస్‌ఎఫ్) సైనిక వందనం సమర్పించారు. రాజరాజన్ మాట్లాడుతూ ఇస్రో కుటుంబానికి, దేశ ప్రజలకు రిపబ్లిక్‌డే శుభాకాంక్షలు తెలిపారు. స్పేస్ సెంట్రల్ స్కూల్ ఉపాధ్యాయులను, అగ్రశ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు.

అలరించిన సాంస్కృతికం

శ్రీహరికోట స్పేస్ సెంట్రల్ స్కూల్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. దేశభక్తి గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు, సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా షార్ కేంద్రంలో డాగ్‌స్క్వాడ్, సాయుధ బలగాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

సూళ్లూరుపేటలో..

పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి అనిల్‌కుమార్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కన్నంబాకం రవికుమార్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ మధు, ఎస్‌ఐ బ్రహ్మనాయుడు, పురపాలక కార్యాలయంలో కమిషనర్ నరేంద్రకుమార్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.



సూళ్లూరుపేట : జెండా ఎగురవేస్తున్న న్యాయమూర్తి అనిల్‌కుమార్

వెంకటగిరి రూరల్ : మండలంలోని వల్లివేడు వద్ద 9వ బెటాలియన్‌లో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమరవీరుల స్తూపం వద్ద కమాండెంట్ పి.ప్రకాష్ జాతీయ జెండాను ఎగుర వేసి సెల్యూట్ చేశారు. అనంతరం సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ మనోహర్, ఏఓ చంద్రమౌళి, డీడీ గంగరాజు, గోవిందరాజు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో..

పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీపీ తంబిరెడ్డి తనుజారెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు,, బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పురపాలక కార్యాలయంలో కమిషనర్ వెంకటరమణయ్య జాతీయ జెండాను ఎగుర వేశారు. వెలమపాళెంలో గాంధీ విగ్రహం వద్ద సచివాలయంలో వైస్సార్‌ఆర్‌సీపీ పట్టణ కన్వీనర్ ఢిల్లీబాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత చింతపట్ల మురళి, నాయకులు హనుమంతు పాల్గొన్నారు.

రాపూరు : తహసీల్దార్ కార్యాలయం వద్ద డీటీ సురేఖ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అప్పాజీ, పోలీస్ స్టేషన్‌లో సీఐ సుబ్రమణ్యం, కండలేరు జలాశయం డీఈ బాబయ్య, గోనుపల్లె ప్రాథమిక పాఠశాలలో వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు నెల్లూరు రవీంద్రారెడ్డి, రాపూరు సచివాలయంలో సర్పంచ్ జయ్యమ్మ, ఆర్టీసీ డిపోలో మేనేజర్ అనిల్‌కుమార్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్‌నాయక్, బొజ్జనపల్లె ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు హజరత్తయ్య, వేపినాపి పీహెచ్‌సీలో వైద్యుడు సూర్యధర్మేంద్ర, గుడ్ షెపర్డ్ స్కూల్‌లో ప్రిన్సిపల్ రాజరత్నం జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఉత్తమ పురస్కారాలు

నెల్లూరులో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ చేతులమీదుగా ఎంఈఓ శ్రీనివాసులు అవార్డు అందుకున్నారు. అలాగే జేసీ కూర్మనాథ్ చేతులమీదుగా సిద్ధవరం ఫీల్డ్ అసిస్టెంట్ చిరంజీవి పురస్కారం పొందారు.





నెల్లూరు జిల్లా కలెక్టర్, జేసీ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న శ్రీనివాసులు, చిరంజీవి

దక్కిలి (బాలాయపల్లి) : బాలాయపల్లె మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు జాతీయ జెండా ఎగురవేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి రావి దేవికా చౌ,దరి, డీటీ శిరీషా, వీఆర్‌ఓలు శ్రీనివాసులురెడ్డి, ఆదిశేషయ్య పాల్గొన్నారు.

దక్కిలి : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రసన్నకుమారి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్‌బాబు, అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీదేవి జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు, సూపరిండెంటెంట్ అనురాధ పాల్గొన్నారు.



గూడూరు : జెండా వందనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, ఆర్‌డీఓ, డీఎస్పీ తదితరులు

తడ : తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్‌స్టేషన్ వద్ద ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ జయజయరావు, ఎంపీడీఓ రఘురెడ్డి, ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పెళ్లకూరు : మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్ధార్ రామయ్య, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ సురేష్‌బాబు, వెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం మునిరాజా మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. మండలంలోని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు పతాకావిష్కరణ చేశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, ఏపీఓ దయానంద్ పాల్గొన్నారు.

ఓజిలి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రజనీకాంత్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శివరామసుబ్బయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ ఆదిలక్ష్మి, ఎంఈఓ శైలజ జాతీయ జెండాను ఎగురవేశారు. మానమాల గ్రామంలోని పాఠశాలల్లో కురుగొండ సహకార సంఘం అధ్యక్షులు ఉచ్చూరు శోభారాణి జాతీయ పతాకం ఆవిష్కరించారు. విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భవానీ, ఢిల్లీరాణి పాల్గొన్నారు.

దొరవారిసత్రం : మండలంలోని అక్కరపాక, ఏకొల్లు, తల్లంపాడులోని పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, ఎంపీడీఓ రఘురామయ్య, ఎంఈఓ కృష్ణయ్య, సీఐ జగన్‌మోహన్‌రావు, ఎస్‌ఐ తిరుమలరావు, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నాయుడుపేట : పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో న్యాయమూర్తి పి.సంయుక్త జాతీయ జెండా ఆవిష్కరించారు. జడ్జి మాట్లాడుతూ సమ సమాజస్థాపనకు రాజ్యాంగం ఎంతగానో ఉపయోగ పడిందన్నారు. డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ రాజేంద్ర, ఎంపీడీఓ కార్యలయం వద్ద ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి, సర్కిల్ కార్యాలయం వద్ద అర్బన్ సీఐ శ్రీనివాసులురెడ్డి జెండా వందనం చేశారు.కార్యక్రమంలో న్యాయవాదులు, వెందోటి పార్థసారథిరెడ్డి, మండిగ సోమశేఖర్, పసల చెంగయ్య, కిషోర్, హరిబాబు, దశయ్య, గంగాప్రసాద్ పాల్గొన్నారు.



నాయుడుపేట : పతాకావిష్కరణలో న్యాయమూర్తి సంయుక్త

మత్స్యశాఖకు అవార్డులు

చిల్లకూరు : చిల్లకూరు, కోట, చిట్టమూరు, బాలాయపల్లె మండలాలలో పని చేసే మత్స్యశాఖాధికారులు అందించిన సేవలకు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, ఆర్‌డీఓ కిరణ్‌కుమార్ చేతులమీదుగా పురస్కారాలు అందించారు. గూడూరులో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో మత్స్యశాఖాధికారులు గోను రఘుబాబు, రెడ్డి నాయక్‌తో పాటు, మత్స్యశాఖ సహాయకులు, సాగరమిత్రలు ఎస్.వెంకటరమణ,వరప్రసాద్, సునీతమ్మ, నాగరాజు, సీహెచ్ శ్రీనివాసులు, విజయ, సాయి, షేక్ హజీరా, రవికుమార్ ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ క్రమంలోనే పేదలకు విశేష సేవలందిస్తున్న చేడిమాలకు చెందిన రాజానేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు, బూదనం గ్రామంలోని అమ్మా నాన్నా సేవా సదన్ సంస్థ, చిల్లకూరులోని పీపుల్స్ చైల్డ్ ఎడ్యుకేషనల్ ట్రస్టు నిర్వాహకులకు సైతం అవార్డులు వరించాయి. అలాగే మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు , పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ అంజిరెడ్డి , మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటసూర్యసాయి, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ మీరా సాహెబ్ జాతీయ జెండా ఆవిష్కరించారు.



ప్రశంసాపత్రాలు అందుకుంటున్న మత్స్యశాఖ అధికారులు, సిబ్బంది

ట్రై సైకిళ్లు..క్రీడా సామగ్రి పంపిణీ

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తమ్మినపట్నంలోని జిందాల్ పవర్ లిమిటెడ్ సింహపురి యూనిట్ యాజమాన్యం వారు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, యువతకు క్రీడా సామగ్రి పంపిణీ చేసారు. ప్లాంట్‌లోని సావిత్రి విహార్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ హెడ్ అహ్మద్ మన్సూరి, సరోజ్ పాది, దిలీప్‌కుమార్‌పాటక్, విల్సన్, కోటేశ్వరరావు, మ్యాథ్యూ, లీలాదుర్గా, సర్పంచ్‌లు సుబ్రమణ్యం, మాధవి, ఏడుకొండలు, లావణ్య, నాసిన సుబ్రమణ్యం, ఎంపీటీసీ సభ్యుడు దారా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కోట : మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పద్మావతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ భవానీ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నాగబాబు, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ మస్తానయ్య జాతీయ జెండాను ఎగురవేశారు.ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు.

సైదాపురం : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ వాసు, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ దయకర్ జాతీయ జెండా ఎగుర వేశారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఏఓ పురుషోత్తం శివకుమార్, టీడీ అనురాధ పాల్గొన్నారు.

గూడూరురూరల్ : పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్డీఓ కిరణ్‌కుమార్ ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్డీఓ మాట్లాడుతూ గూడూరు డివిజన్‌లోని పలు శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికను వివరించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు పురస్కారాలను అందజేశారు. అలాగే రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ లీలారాణి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు జాతీయ పతాకం ఆవిష్కరించారు.





కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఆర్‌డీఓ చంద్రముని, ఇంజినీర్ రాధాకృష్ణమూర్తి

దర్గా ఆవరణలో..

పట్టణంలోని హాషిం హుస్సేనీ దర్గా ఆవరణలో దర్గా కమిటీ అధ్యక్షుడు షేక్‌రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మగ్దూం,అన్వర్‌బాషా, కాలేషా,అబ్దుల్‌రహీం, కరిముల్లా, షానవాజ్ పాల్గొన్నారు.

వాకాడు : ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ నాగభూషణమ్మ, అలాగే సొసైటీ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ఎంపీడీఓ గోపీనాథ్, తహసీల్దార్ నరసింహారావు, ఎంఈఓ నసీంఅలీ, ఎస్‌ఈబి సీఐ శ్రీనివాసులు వారి వారి కార్యాలయంలో జెండా ఎగరవేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

కలువాయి: స్థానిక సచివాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి పాల్గొన్నారు.



పెళ్లకూరు : ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న అధికారులు



విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు



దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేస్తున్న జిందాల్ కంపెనీ ప్రతినిధులు